JSC-8-TE

# క్రీస్తు న్యాయ సింహాసనం ఎదుట మనం పొందగలిగే లేక పోగొట్టుకునే బహుమానములు. కార్యక్రమం -8

**అనౌన్సర్:** మనమందరం క్రీస్తు న్యాయ పీఠం ఎదుట ప్రత్యేక్షం కావలెయునని బైబిలు గ్రంధం క్రైస్తవులకు చెబుతున్నది. ఐతే ఈ తీర్పు వలన ప్రయోజనమేమిటి? యేసు మన పాపములకు పూర్తి పరిహారం చెల్లించాడని బైబిలులో వ్రాయబడి ఉన్నది కదా?

అలాగైతే, ఎందుకు క్రైస్తవుల కింకను తీర్పు జరుగుతున్నది? ఈ న్యాయ తీర్పుకు రక్షణకు ఎలాంటి సంబంధం లేదు. రక్షణ దేవుడు మనకిచ్చే ఉచిత వరం. మనం క్రీస్తును అంగీకరించిన వెంటనే రక్షణ మనకు లభిస్తుంది.

క్రీస్తు మనల్ని రక్షించిన తరువాత మనం ఎలా జీవించామనే అంశాన్ని ఈ న్యాయ పీఠం పరిశీలిస్తుంది. క్రీస్తు కొరకు మనం చేసిన పనులన్నీ ఇక్కడ క్షుణ్ణంగా పరిశీలించబడును.

మంచిపైననూ, చెడ్డపైననూ దేహమోతో జరిగించినవాటి ఫలమును ప్రతివాడు పొందునట్లును మనమందరమూ క్రీస్తు న్యాయ పీఠం ఎదుట ప్రత్యేక్షం కావలయునని బైబిలు చెబుతున్నది.

క్రీస్తు కొరకు చేసిన మంచి పనులకై ప్రతి ఫలం పొందటాన్ని మనం అర్థం చేసుకోగలం. ఐతే చేడుపనులకు కూడా మనం ప్రతి ఫలాన్ని పొందుతామని బైబిలు చెప్పడంలో అర్థం ఏమిటి? అవిశ్వాసులైన క్రైస్తవులు, విశ్వాసులైన క్రైస్తవులు పొందేటంత ఫలితాన్ని అందుకోలేరని దీని భావమా?

ఐతే క్రీస్తు న్యాయ పీఠం ఎదుట మనం కన్నీరు కారుస్తామా? పరలోకంలో మన స్థానాన్ని నిత్యకాలానికి నిర్ణయించే బహుమతులను, ఘనతను, ప్రత్యేకతలను పోగొట్టుకుంటామా?

బైబులు ఆధారంగా ఈ ప్రశ్నలకు జావాబుల నివ్వడానికి నేడు మన అతిధిగా, చికాగో, ఇల్లెనియసు లోని మూడి సంఘ కాపరియైన డా. ఎర్విస్ లుట్సర్ వచ్చారు. న్యాయ పీఠం వద్ద యేసు క్రీస్తు మిమ్మల్ని పరిశీలించినప్పుడు మీలో దేనిని వెతుకుతాడో ఈ కార్యక్రమంలో తెలుసుకోండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్: ___:**_స్వాగతం. జరిగిన కార్యక్రమాలన్నిటిలో మనం ముఖ్యంగా ఒక అంశాన్ని గురించి చర్చించాం. మనం యేసు క్రీస్తు న్యాయ పీఠం ముందు నిలుచుని రక్షకుని కన్నులలోకి చూచినపుడు మన జీవితాల్ని పరిశీలించిన క్రీస్తు దేన్ని వెతుకుతాడు. ఈ దారావహికలో మా అతిధి మూడి చర్చి సీనియరు పాస్టర్ డా. ఎర్విస్ లుట్జార్. ఈయన దీన్ని గురించి చెబుతారు.

**డా. ఎర్విస్ లుట్సర్:** చూడండి, జాన్, ఇది నిజంగా అధ్బుతమైన సత్యం అనగా మనం యేసు క్రీస్తు కనులలోకి చూస్తుండగా ఆయన మారు మనస్సు తర్వాత మన జీవితాలను పరిశీలించి చూడటం ఊహించుకోండి. మనమందరం యేసు క్రీస్తు న్యాయ పీఠం ముందు నిల్చుంటామని బైబిలు గ్రంధం కచ్చితంగా చెబుతున్నది. దీనికి గ్రీకు పదం 'బీమా' దీనికి కారణం గ్రీకు, రోమనులు నిల్చోడానికి కట్టబడిన ఎత్తైన వేదిక అది పరుగు పందెంలాంటి వీటిలో గెలిచిన వారికి అధికారులు ఈ వేదికపైనే పథకాల్ని బహుమతుల్ని అందిస్తారు.

మన మందరం యేసు క్రీస్తు న్యాయ పీఠం ముందు నిల్చుంటామని, కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక 5 అధ్యాయంలో పౌలు చెప్పాడు. క్రైస్తవుల్ని గురించి మాట్లాడుతున్నాడు. క్రీస్తు మనకోసం మరణించాడు గనుక మనం ఎలాంటి పరీక్షలు లేకుండా నేరుగా పరలోకం వెళ్లిపోతామని చాలా మంది క్రైస్తవులు తలుస్తున్నారు. ఐతే క్రీస్తు మనల్ని పరీక్షిస్తాడని బైబిలు స్పష్టంగా చెబుతున్నది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: ___: దేవుడు తన కృపతో మనల్ని రక్షించిన తరువాత, క్రీస్తు కోసం మనం చేసిన సేవకు కూడా ప్రతిఫలమిస్తానని ఆయన వాగ్దానం చేశాడని వాక్యమన్నది. దేవుడు అనేక వాగ్దానాలు చేసిన ప్రతిఫలాన్నాశించి క్రీస్తును సేవించడం స్వార్ధమని కొందరు అంటున్నారు. డా. లుట్జార్ దీనికి జవాబునిస్తున్నాడు. వినండి.

డా. ఎర్విన్ లుట్సర్: చూడండి, జాన్, కొందరు అతి భక్తి చూపిస్తూ, ప్రతి ఫలాన్నాశించక దేవుణ్ణి సేవించలేమా అని ప్రశ్నిస్తుంటారు ఇలాంటి వారు అతి భక్తి పరులు. నిజమే, ప్రతిఫలం లభించినా లభించకున్నా మన ఆరాధనకు ఆయన అర్హుడే, ఐతే ప్రతిఫలాన్నిచ్చేది మనం కాదు. దేవుడు తన కృపతో ప్రతిఫలాలనిస్తాడు. దీవెనలివ్వాలనేది తండ్రి ఆలోచన అందుకే క్రొత్త నిబంధనలోను, పాత నిబంధనలోను ప్రతి ఫలాల నాశించిన చాల మందిని గురించి మనం చదువుతున్నాము. మనం దేవుని సేవించేందుకు స్వార్ధం కూడా ఒక కారణమే. ఈ రోజొక ప్రశ్న అడుగుతున్నాను. క్రీస్తును తృప్తి పరచేందుకు దేవుని సేవించడం తప్పా? ఆయనను తృప్తి పరచడం ముఖ్యమని మీరు గ్రహిస్తారని అనుకుంటున్నాను. అనగా, యేసు క్రీస్తు కనులలోకి చూస్తే ఎలాగుంటుందని ఇపుడు ఆలోచిస్తున్నాను. ఆయన నన్ను మెచ్చుకోవడం వినాలి.

ఇక్కడ అపోస్తలుడైన పౌలు చెప్పిన అంశం చాలా ముఖ్యమైనది మునుపే మేము దీన్ని సూచించాము. ఐతే మరింత స్పష్టంగా గ్రహించడానికి మరోసారి చదువుతున్నాను. మన మందరం క్రీస్తు న్యాయ పీఠం ముందు నిల్చోవాలని పౌలు చెప్పిన తర్వాత, “కావున దేహమందున్నను దేహమును విడిచినను ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల ఆపేక్షించు చున్నామన్నాడు. అందరం క్రీస్తు న్యాయ పీఠం ముందు నిలుచోవాలని చెప్పాడు”.

అంతేకాక, ఆ మాట చెప్పినతరువాత, మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుషుల్ని ప్రేరేపిస్తున్నామన్నాడు. పలువురు ఈ వాక్యాన్ని చదివి, అపోస్తలుడు పౌలు క్రైస్తవేత్తరుల్ని గురించి మాట్లాడుతున్నాడని అనుకుంటారు. ఐతే అతడు మనల్ని గురించే మాట్లాడుతున్నాడు. మనం దీనినంతటిని సమతుల్యం చేసి క్రీస్తు న్యాయ పీఠం గురించి భయపడవలసిన పనిలేదని గ్రహించడానికి చాలా కాలమవుతుంది. ఐతే ఆయన రాకడ గురించి సిగ్గుపడనవసరము లేని విధంగా జీవించాలని యోహాను చెబుతున్నాడు.

నేనేం చెబుతున్నాను? విషయం ఇది. క్రీస్తును తృప్తిపరచడమే ముఖ్యమైనదని గుర్తించనంత వరకు ప్రతిఫలాల వలన ప్రోత్సహించబడి సేవచేయడంలో ఎలాంటి తప్పు లేదు. దీన్ని మనసులో ఉంచుకుని ప్రజలు ఎన్నిసార్లు బైబిల్లో ప్రతిఫలాల వలన ప్రోత్సహించబడ్డారో చూడండి.  యేసు ప్రోత్సహించబడ్డాడా? ఎందుకు? తన ముందుంచబడిన ఆనందం కోసం సిలువను సహించాడు.

దేవుడు, శిల్పియు, నిర్మాణకుడైయున్న పునాదులుగల పట్టణం కొరకు ఎదురు చూచిన అబ్రహాము సంగతేమిటి? హెబ్రీ 11 అధ్యాయం యేమని చెబుతున్నది? తనకు రాబోయే ప్రతిఫలాన్ని గౌరవించి మోషే ప్రోత్సహించబడ్డాడు. నేను వ్యర్థంగా పరుగిడలేదని నాకు అతిశయం కలుగునని పౌలు చెప్పాడు. ఈ కారణాలన్నిటిని బట్టి సేవకోసం మనం ప్రోత్సహించబడాలి. నిజానికి ప్రఖ్యాత వేదాంతి యోనాతాస్ ఎడ్వర్డ్స్ చెప్పిన మాట నాకెంతో నచ్చింది. ఈ లోకంలో విశ్వాసంగా జీవించిపైలోకంలో వీలైనంత సంతోషాన్ని పొందాలని ఆశిస్తున్నానని చెప్పాడు. ఇది స్వార్థంతో చెప్పిన మాట కాదు. అతడు యేసును తృప్తిపరచదలచాడు మీకు అదే కోరిక ఉన్నదని ఆశిస్తున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__** ఇక్కడ ఒక ప్రశ్న. క్రీస్తు ముందు నిల్చున్నప్పుడు మీకు ఏదైనా ప్రతిఫలం దొరుకుతుందని అనుకుంటున్నారా? ఏమీ దొరకదని కొందరు అనుకుంటున్నారు. అలా తలుస్తున్నట్లైతే, ఆలా ఆలోచిస్తుంటే, ఇదిగో మీకు ప్రోత్సాహక వచనం జాగ్రత్తగా వినండి.

**డా. ఎర్విస్ లుట్సర్:** చూడండి, దేవుని రాజ్యంలో కొందరికి ఇతరులకంటే మంచి స్థలం దొరుకుతుందని స్పష్టంగా చెప్పాడు. మనకు అధిక బాధ్యతలుంటాయి. కొందరికి ప్రత్యేక అవకాశాలివ్వబడతాయి. ఐతే ఇప్పుడు, ఎంత సేవ చేసినా ప్రయోజనం లేదనుకుంటున్న కొందరితో మాట్లాడుతున్నాను. నా ప్రియ స్నేహితుడా! నీవు రాజ కుమారుడవు, కుమార్తెవు. నీవాయన వాడవు. దాన్ని ఆయన గుర్తించాడు. నీ తల వెంట్రుకలు కూడా లెక్కించబడ్డాయని వాక్యం చెబుతున్నది. పిచ్చుక పడినా ఆయన చూస్తాడు. గిన్నెడు నీళ్లిచ్చినా ఆయన గుర్తుంచుకుంటాడు. కనుక ఈ రోజు పనిని ప్రారంభిస్తున్నపుడు, దేవుడు సమస్తాన్ని గమనిస్తూ, మనకు ఉదారంగా ప్రతిఫలమిచ్చేందుకు దాన్ని గుర్తుపెట్టుకుంటాడని తెలుసుకోండి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__** మన క్రైస్తవ జీవితంలో, తరచుగా మనకివ్వబడిన పనులు, అవకాశాలు ఆకర్షణీయంగా ఉండవు. నిజానికి, అవి చాలా కష్టమైన పనులుగా కూడా ఉంటాయి. చేసేందుకు ఇష్టముండదు. మీరు దేవుని సేవిస్తూన్నా, మేకివ్వబడిన పనిని బట్టి దాన్లో మీకెలాంటి సంతోషం కలుగక పోతే, నేను చెప్పే మాట సహాయపడగలదు. జాగ్రత్తగా వినండి.

**డా. ఎర్విస్ లుట్సర్:** చూడండి జాస్, మనకు నచ్చని పనుల్ని చేయమని దేవుడు పిలుస్తుంటాడు. చక్కని సేవకు అవకాశమున్న మినిస్ట్రీల్లో ఉన్నవారు కూడా, కొన్నిసార్లు ఒక బాధ్యతలాగా ఇష్టం లేని పనుల్ని చెయ్యవలసి వస్తుంది. యేసు ఒక ఉపమాన కథ చెప్పాడు. యజమాని చెప్పిన పనిని చేయకుండా ధిక్కరించిన

దాసుడు తర్వాత పాశ్చాత్తాపపడి తర్వాత ఆ ఆపనిని చేసి ముగించాడు. పనిని చేయని మరొక దాసుని కంటే ఇతడు మేలని యేసు చెప్పాడు. మనం కేవలం బాధ్యతల్ని ముగిస్తే పనికిమాలిన దాసుల మన్నాడు.

నిజానికి, నేను ఇలా ఆలోచిస్తుంటాను. మనకు ఒక పని చేయడం ఇష్టం లేక పోయినా యేసు క్రీస్తు మహిమ కొరకు చేసినట్లైతే ఎంతో అధిక ఫలితం దొరుకుతుందని తలుస్తుంటాను. మనకు నచ్చిన పనుల్ని చేయడం సులభం. మనకు నచ్చని పనుల్ని చెయ్యమని దేవుడంటాడు క్రీస్తు మహిమ కోసం ఆ పనిని సరిగా చేస్తే ఆయన దాన్ని గుర్తించి ప్రత్యేక దీవెననిస్తాడని అనుకుంటున్నాను.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:__**గమనించండి, మీరు విశ్వాసులైతే, క్రీస్తు న్యాయ పీఠం ముందు తప్పక తలుస్తుంటారు. ఔనా? అలాగైతే, బైబిలు నిన్ను ఈ విషయంలో ప్రోత్సహిస్తున్నది. దేవుడు గొప్ప ప్రతిఫలమియ్యదలచాడు. ఐతే, గొప్ప ప్రతిఫలాన్ని పొందడానికి నువ్విక్కడ ఏంచెయ్యాలి? నిన్ను పరిశీలించి ఎలాంటి ప్రతిఫలాన్నిస్తానని క్రీస్తు చెప్పాడు. పౌలు చెబుతున్నాడు ఒలింపిక్ ఆటగాళ్లను ఉదాహరిస్తూ మనం ఎలా జీవించాలో చెబుతున్నాడు. ఈ అంశంలో పౌలు బోధను డా. లుట్జార్ వివరిస్తారు. వినండి.

**డా. ఎర్విన్ లుట్సర్:** చూడండి జాన్, పౌలు ఈ రోజు జీవించి ఉన్నట్లైతే ఒలంపిక్స్ గురించి మాట్లాడి ఉండేవాడని అనుకుంటాను. అతడు ఆటల గురించి తరచుగా చెప్పేవాడు. ఎందుకంటే మంచి అథ్లెట్ కు ఉండవలసిన కఠిన క్రమ శిక్షణ మంచి క్రైస్తవునికి కూడా ఉండాలని పౌలు తలుస్తున్నాడని నేను అనుకుంటున్నాను. అతడు మొదటి కొరింథీ 9 లో చెబుతున్నాడు, “పందెంలో అందరూ పరుగేత్తుతారు కాని ఒక్కనికే బహుమానమని మీకు తెలియదా? బహుమానం పొందేలా పరుగెత్తండి”. ఐతే మనం పరిగెత్తే పందెం అందరం గెలిచే పందెం కావడం సంతోషం ఇది వేరొక రకం పందెం

పందెంలో పోరాడు వాడు అన్ని విషయములలో మితంగా ఉంటాడని అతడు చెబుతున్నాడు. పోటీ పడటమంటే, గ్రీకు బాషలో శ్రమ పడటం, దాన్ని తర్వాత వివరిస్తాను, శ్రమతో క్రమ శిక్షణ పాటించాలి”. వారు క్షయమగు కిరీటం కొరకు మనం అక్షయమగు కిరీటం పొందుటకు మితంగా ఉన్నాము. నేను గురి చూడకుండా పరుగెత్తను గాలిని కొట్టినట్లు పోరాడను నా శరీరాన్ని నలుగగొట్టు కొనుచున్నాను ఇతరులకు భోదించిన తరువాత నేనే భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరాన్ని నలుగాగొట్టి లోపరుచుకుంటున్నాను అని పౌలు రాశాడు.

మంచి అత్లేటుగా మంచి క్రైస్తవునిగా మారేందుకు మీకు కావాల్సిన కొన్ని లక్షణాలను క్లుప్తంగా చెబుతున్నాను. నిజమే, మొదటిది, క్రమ శిక్షణ, శ్రమ పడాలి, మీరెప్పుడైనా ఆగస్టు నెలలో ఫుట్ బాల్ క్రీడా ప్రాంగణం ప్రక్కనుండి వెళ్తున్నప్పుడు, హేల్మేట్లు పెట్టుకుని రగ్బీ ఆడుతున్న ఆటగాళ్లను చూడండి. వారి ఒళ్లంతా చెమట, ఎవరింత కష్టపడుతున్నారని మీరు తలంచుకుంటారు. నిజమే, ఎవ్వరూ వాళ్ళను కష్టపడమని అనలేదు. వాళ్లకిది ఇష్టం దీనికోసం పార్టీలను, అవకాశాలను వదులుకుంటారు. ఎందుకని? క్రమముగా కిరీటాన్ని పొందేందుకు నా కుమార్తె చదివిన ఉన్నత పాఠశాలకు వెళ్లి చూస్తే అద్దాల బీరువాలోంచి అనేక ట్రోఫీలు కనిపిస్తాయి. ఐతే అవి క్షయమైనవి ఆ ట్రోఫీలు కలకాలం నిలువవు. ఒక క్రమ శిక్షణ ఉంది.

గురి ఉన్నది. “గాలిని కట్టనని” పౌలు చెప్పాడు. నువ్వొక దిక్కుకు వెళుతున్నావు నేనొక పొలంలో పెరిగాను అక్కడ నిజంగా జరిగిన కథ, నిజం కథ, ఎందుకంటే నాకు ఆ రైతు తెలుసు, నేరుగా దున్నుకుంటూ వెళ్ళాలని అనుకున్నాడు. అతడు అరమైలు దూరాన ఉన్న వస్తువుపై దృష్టి నిలిపి ట్రాక్టరుపై కూర్చుని నేరుగా తోలుతూ దానిపై నుండి దృష్టి తిప్పకుండా, నేరుగా దానివైపే వెల్తున్నాడు. చాలా గొప్ప ఆలోచన అనుకున్నాడు గాని

వెనుదిరిగి చూస్తే నాగలి చాలు వంగి ఉన్నది. దగ్గరకు వెళ్లి చూస్తే అదే వస్తువనుకుని ఆవుపై దృష్టి నిలిపి తోలుకెల్తుండగా అది దూరంగా నడిచి వెళ్తున్నది. పొలంలో గీత వంపు తిరిగి ఉంది.

ఈ మాటను జాగ్రత్తగా వినండి. విశ్వాసమునకు కర్తయూ దానిని కొనసాగించువాడును అయిన యేసు వైపు చూడాలనే సరియైన లక్ష్యం మనకు లేకపోతే, మన జీవితాలు చెడిపోతాయి. మనకు సరియైన జీవితాలు కావాలంటే ఏది ఏమైనా క్రీస్తు వైపు చూస్తాననాలి. కష్టాలు వచ్చినప్పుడు సమస్యలు వచ్చినప్పుడు యేసును గురించి మరింత తెలుసుకుని ఆయనపై దృష్టి నిలపాలి. మనం క్రమశిక్షణ గురించి చెప్పుకున్నాం. యేసు క్రీస్తుపై ఎల్లప్పుడు మన దృష్టి ఉండేలా చూసుకోవాలి. నిర్ణయించుకోవాలి.

మనముందున్న పందెంలో ఓపికతో పరుగెత్తుదామనే హెబ్రీ పత్రికలోని వచనాన్ని గుర్తించుకోండి. మనం తొట్రిల్ల కూడదని వాక్యం చెబుతున్నది. మోకాళ్లను సడల నివ్వకండి. సుళువుగా చెక్కున బెట్టు పాపాన్ని వదలండి. పొడవాటి కోటు ధరించి పరుగెడుతున్న వ్యక్తి కోటు అడ్డం పడి క్రిందపడుతుంటాడు. పాపం ఇదే విధంగా చేస్తుంది మనం క్రింద పాడినప్పుడు మనతోటి ఇతరుల్ని కూడా క్రింద పడేయకూడదు నిజమేమిటంటే, తట్టుకుని పాడినప్పుడు సాధారణంగా ఇతరుల్ని కూడా మనతోటి పడేస్తాం. అందుకే, జాస్, మనం జీవిత మార్గంలో పరుగెత్తి పోతునప్పుడు పడిపోయిన విశ్వాసుల్ని చూస్తే, మనం ఏం చెయ్యాలో తెలుసా? వారికి సహాయ పడాలి. సడలిన మోకాళ్లను బలపరచమని పౌలు చెప్పాడు. చివరి గీత వరకు ఇతరులకు సహాయపడదాం. అంతే కాక, మనం నిబంధనల ప్రకారం పరుగెత్తాలని కూడా చెప్పాలి. ఉదాహరణకు పరుగు పందెంలో నిపుడైన బెస్ జాన్సన్ కొన్నేళ్ళ క్రితం స్వర్ణ పతకం సంపాదించాడని మీకు తెలుసు. ఐతే అతడి శరీరంలో స్టెరాయిడ్స్ ఉన్నదున అతని కృషి వృదా అయ్యింది. కనుక నిబంధన ప్రకారం పరుగెడదాం. నేను భ్రష్టుడనై పోకుండా దీన్ని చేస్తున్నానని పౌలు చెప్పాడు.

మనం క్రీస్తు న్యాయ పీఠం ముందు నిల్చున్నప్పుడు అధిక నష్టం పొందే అవకాశం ఉందని మీరు తెలుసుకోడానికి చాలినన్ని సంగతుల్ని మేము ఈ దారావాహికలో బోధించాము. జాన్, తనకు అవకాశం ఉండదేమో ననుకున్న అపోస్తలుడైన పౌలు జ్ఞాపకం వస్తున్నాడు. అంటే అతడు పరలోకానికి వెళ్ళాడని కాదు. అతడికి అధిక ఫలితం దొరకదు. దీన్ని భావాన్ని గురించి ఆలోచించండి. క్రమశిక్షణ పాటించాలి. ఉదయం తొమ్మిది గంటలకు ముందు వాక్య పఠనంలో, ప్రార్ధనలో గడపాలని నేను ఎప్పుడూ ప్రజలకు చెబుతుంటాను. నీ దినాన్ని గురించి దేవునికి అప్పగించాలి గనుక నీ దినాన్ని దేవునికివ్వు. మనం ఆవిధంగా జీవితంలో తప్పక నిర్ణయించుకోవాలి. మన జీవిత దిశా నిర్దేశాన్ని పూర్తిగా క్రీస్తుకే అప్పగించాలి.

కనుక మిమ్మల్నీ రోజు ప్రశ్నిస్తున్నాను ఒక క్షణం ఆలోచించండి. ఇరవై ఏళ్ళ తర్వాత, ఈ రోజెం చేసి ఉంటే బాగుండేదని తలుస్తారు? ఆ పనిని ఈ రోజే చెయ్యండి ఇప్పుడే చెయ్యండి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** __:__ చివరి మాట, క్రీస్తు ముందు నిల్చోవడమనే ఈ మాట మిమ్మల్ని భయపడుతుంటే, మీరు భయపడాల్సిన పనిలేదు. మీరు దేవుని మాటను, సువార్తను తెలుసుకుంటే, నిల్చునే దినం కోసం మీరు ఎదురు చూస్తుంటారు. దీన్ని వినండి. మీ హృదయం సంతోషంతో ఉప్పొంగుతుంది.

**డా. ఎర్విన్ లుట్సర్:** జాన్. క్రీస్తును అంగీకరించకుండా ఈ కార్యక్రమాన్ని చూస్తున్న వారికి ఒక సంగతిని కచ్చితంగా చెబుతున్నాను పాపాలను ఒప్పుకున్నంత మాత్రాన సరిపోదు. చేసిన పాపాలన్నీ మీకు గుర్తుండవు. పాపాల్ని ఒప్పుకున్నా అది రక్షకు మార్గం కాదు. మీరు మీ పాపాలతోనే వచ్చి యేసు క్రీస్తును మీ రక్షకునిగా అంగీకరించాలి. ఆయన రక్షించగలడని విశ్వసించాలి. అప్పుడు మీరు క్షమించబడతారు.

కనుక, మనం పాపాలను తప్పక ఒప్పుకోవాలి. మనం తప్పు చేస్తే తండ్రి మనల్ని ఇలాగే క్రమ శిక్షణలో పెడతాడు. ఔను దేవుడు మనకు గుర్తు చేసిన పాపాలన్నిటినీ ఒప్పుకోవాలి. ఐతే శుభవార్త వినండి. మనకు గుర్తున్న పాపాలను ఒప్పుకుంటే మనకు గుర్తులేని పాపలు క్షమించబడతాయి.

దేవుడు వెలుగై యున్నందున మనం వెలుగులో నడిస్తే ఒకరితో ఒకరం సహవాసం కలిగి ఉంటామని బైబిలన్నది. దేవుడు మనతో మనం దేవునితో కలిగి ఉండే సహవాసమే ఇది. యేసు క్రీస్తు రక్తం మనల్ని సకల పాపములనుండి శుద్ధీకరిస్తుంది. మనం ఒప్పుకోవాల్సిన పాపాలను చూపించమని మనం పరిశుద్ధాత్మను అడగాలి. ఆ పాపాలను ఒప్పుకుంటే, మనం మర్చిపోయిన పాపాలను గురించి దిగులు పడాల్సిన పనిలేదు. గుర్తించుకోండి, దేవుడు మనల్ని క్రమశిక్షణలో పెడుతూ ఆయన నీతిని అంగీకరించమంటున్నాడు. మనం ఆ నీతి నుండి పైదొలగితే, ఆ నీతిలోకి రమ్మంటున్నాడు. పాపపు ఒప్పుకోలు అనగా ఇదే.

**డా. ఎర్విన్ లుట్సర్:** చూడండి జాన్, అధిక వేగంతో తోలుతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్న కథ యిది. కోర్ట్ అపరాధం చెల్లించేందుకు అతడి వద్ద డబ్బు లేదు. ఆ జడ్జి తన కుర్చీలోంచి దిగి వచ్చి, క్రింద తన జడ్జి దుస్తులను తొలగించి, ఆ వ్యక్తి ప్రక్కన నిలుచుని తన జేబులో నుండి వందరూపాయల అపరాధం చెల్లించాడు. వెనక్కెళ్ళి తన దుస్తులు ధరించి కుర్చీపై కూర్చుని, ఆ వంద రూపాయల్ని తీసుకుని నీ అప్పు చెల్లించబడిందని చెప్పాడు.

నా స్నేహితుడా, ఇదే సువార్త! ఇదే సువార్త తీర్చలేనంతగా దేవునికి రుణపడి ఉన్నాం. ఈ పాటను గమనించండి. “నీ కన్నీరు సదా పారుతుందా? నా కష్టానికి అంతం లేదా? పాపానికి పరిహారం చెల్లించలేము. నీవు ఒక్కడివే రక్షించగలవు.”

ఇచ్చేందుకు నా వద్ద ఏమీ లేదు. నీ సిలువనే పట్టుకున్నాను. మన అవసరాల్ని తప్ప దేన్నీ సమర్పించలేము. దాన్ని అందుకుంటాం. దేవుని సన్నిధిలో మనం కలకాలం నిలబడేలా మనం దేవుని నీతిని అందుకోగలం. ఇప్పుడు, యేసు క్రీస్తు న్యాయ పీఠం ముందు నిల్చునే వాళ్ళతో నేను మాట్లాడటం లేదు. దాన్ని గురించి మాట్లాడుకున్నాం. యేసు క్రీస్తు రక్షణను అంగీకరించిన మహా ధవళ సింహాసన తీర్పులో నిల్చునే వారితో నేను మాట్లాడుతున్నాను.

ఈ పనినెలా చెయ్యాలని మీరు అడగొచ్చు. ఒక పని చేయబోతున్నాను. ఒక ప్రార్థన చేయబోతున్నాను. మీరందరు దీనిని హృదయంలో ప్రార్థించాలి. ఎందుకంటే మిమ్మల్ని రక్షించేది ఈ ప్రార్థన కాదు. క్రీస్తు నందలి విశ్వాసమే మీ పాపాన్ని మిమ్మల్ని మీరు రక్షించుకోలేని మీ ఆశక్తిని, నిస్సయాహాయతను గుర్తించే ప్రార్థన అది. యేసు సిలువపై మరణించినప్పుడు, పాపులు దేవునితో సమాధాన పడడానికి యేసు మరణించాడని, నీ పాపాన్ని మోసిన వానిగా ఆయన్ను అంగీకరించే ప్రార్థన. అలా ప్రార్థించడం నీకిష్టమేనా?

అందరం ప్రార్థిద్దాం. తండ్రీ! ఈ కార్యక్రమంను టి. వి. లో చూస్తున్న ప్రజలలో ఇంతవరకు యేసు క్రీస్తును విశ్వసించని వారితో నీవు మాట్లాడమని ప్రార్థిస్తున్నాను. తన్ను ఎందరంగీకరించారో వారి కందరికీ, అనగా తన నామము నందు విశ్వసించిన వారిని, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము ననుగ్రహించెను” అని బైబిలు గ్రంథం చెబుతున్నది. తండ్రీ! దీన్ని చూస్తున్న వారు నమ్మేందుకు సహాయపడండి. తండ్రీ వారు విశ్వసించిన తరువాత వారిని పూర్తి రక్షణలోకి నడిపించండి.

ఇప్పుడు నేరుగా అడుగుతున్నాను. నీవు ఆ విధంగా ప్రార్థించావా? ప్రియ ప్రభువా! నేను పాపినని తెలుసు నన్ను నేను రక్షించుకోలేను. యేసు పాపాల కోసం మరణించినందుకు వందనాలు. అలా చెప్పాలి. ఇప్పుడు నేను ఆయన రక్షణను అందుకుంటున్నాను. అలా చెప్పాలి. దేవుని విశ్వసించు వానికి తీర్పు తీర్చబడదు.

విశ్వసింపని వాడు దేవుని కుమారుని యందు విశ్వసింపలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను. ఈ వాగ్దానం మీకు సహాయపడుతుంది.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org